శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమీషనర్ సమావేశం




**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త** నగర పాలకసంస్థ పరిధిలో 2024వ సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల లిస్టు డ్రాఫ్ట్ రోల్, రేషనలైజేషన్ వంటి అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమీషనర్ వికాస్ మర్మత్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో కమీషనర్ అధ్యక్షతన ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మంగళవారం జరిగిన ఈ సమావేశంలో ఏఈఆర్ఓలు దేవికుమారి, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు బాలశంకర్‌రెడ్డి, రాజీవ్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ ప్రతినిధిగా నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## సీడీపీఓలతో ప్రాజెక్టు డైరక్టర్ సమీక్షా



**నెల్లూరు టౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త** నెల్లూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ఐసీడీఎస్ సీడీపీఓలతో పున:సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 12 ఐసీడీఎస్ ప్రాజెక్టులలో జరుగుతున్న పనుల గురించి ప్రాజెక్టు వారీగా తెలుసుకొని సీడీపీఓల నుంచి నివేదిక తీసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు సరఫరా అవుతున్న విధివిధానాలను పీడీ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ నూతన భవనాల పనితీరు గురించి, పాత అంగన్‌వాడీ భవనాల మరమ్మత్తుల గురించి(నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా) ప్రాజెక్టు వారీగా అభివృద్ధిపై నివేదికను ఆయా సీడీపీఓల నుంచి తీసుకోవడం జరిగింది. జిల్లాలోని అంగన్‌వాడీ సెంటర్‌లలో ఇస్తున్నటువంటి టేక్ హోమ్ రేషన్ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు సకాలంలో సరైన పద్ధతులలో వారికి అందజేసే విధానం గురించి, అంగన్‌వాడీ సెంటర్లలో సరఫరా చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పౌష్టికాహార పథకం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సకాలంలో సరైన పద్ధతులలో వారికి అందజేసే విధానం గురించి, అంగన్ వాడీ సెంటర్‌లలో ఇస్తున్నటువంటి ఎగ్స్ గురించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు నాణ్యమైన కోడి గుడ్లు సరఫరా చేసే విధానం గురించి, తదితర విషయాలపై ఆయా సీడీపీఓ నుంచి నివేదికను తీసుకోవడం జరిగింది. ఈ విషయాలన్నింటి పైన రివ్యూ నిర్వహించి సంబంధిత మార్గదర్శకాలను జిల్లాలో ఉన్న సీడీపీఓలందరికి తెలిపారు. అనంతరం ప్రాజెక్టు డైరక్టర్ హేమ సుజనా మాట్లాడుతూ జిల్లాలోని అందరూ సీడీపీఓలు, సూపర్‌వైజర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించి అంగన్‌వాడీ చిన్నారులు కేంద్రాలకు వెలుపల కాకుండా కేంద్రాల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్రాలకు వెళ్లే సమయంలో సమయపాలన తూచా తప్పకుండా పాటించాలని, తరచూ సీడీపీఓలు తనిఖీలు నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని మౌలిక సదుపాయాలను సద్వినియోగపరుచుకోవాలని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఉండేందుకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని అందజేసి మంచి ఆరోగ్యవంతంలో ఉండే విధంగా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## 19నుండి జూనియర్ కళాశాలలకు దసరా సెలవులు

**నెల్లూరు,అక్టోబరు17 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 19నుండి 25వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ, ప్రయివేట్, కార్పోరేట్ జూనియర్ కళాశాలలకు దసరా సెలవులు ఇవ్వటం జరిగిందని ఆర్‌జేడీ సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని అనేక ప్రయివేట్ కళాశాలలను ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కళాశాలల్లో రాజకీయాలకు తావులేదన్నారు. విద్యాసంస్థల యాజమానా న్యలు ఇటువంటి కార ్యక్రమాలను ప్రోత్సహించరాదన్నారు. అనంతరం ఆర్ఐఓ శ్రీనివాసులు మాట్లాడుతు బోర్డు నిభందనలను అన్నీ కళాశాలల యాజమాన్యాలకు తప్పక పాటించాలన్నారు. జిల్లాలోని కొన్ని కళాశాలల్లో రాజకీయపరమైన ప్రచార కార ్యక్రమాలు జరుగుతన్నాయన్న సమాచారం తమకు అందిందని, దీనిని ఉపేక్షింబోమన్నారు. ఇప్పటికే కొన్ని కళాశాలలకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేయటం జరిగిందన్నారు. వారి వివరణ వచ్చిన వెంటనే ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. బోర్డు నిభందలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలుతీసుకోవటం జరుగుతుందని, అవసరమైతే ఆయా కళాశాలల గుర్తింపులు రద్దుచేస్తామని హెచ్చరించారు. ఆర్ఐఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కావలి నూతన మున్సిపల్ కమిషనర్‌గా శ్రావణ్‌కుమార్



**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ నూతన కమిషనర్‌గా జి.శ్రావణ్‌కుమార్ మంగళవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై కావలి మున్సిపల్ కమిషనర్‌గా ఇక్కడికి వచ్చారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న కిరణ్‌ను తిరుపతి అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. కావలి మున్సిపాల్టీలో సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తానని తెలిపారు.

## కామాక్షితాయిసేవలో టిటిడి ప్రధానర్చకులు



**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త** జొన్నవాడలోని శ్రీమల్లికార్జునసా ్వమి కామాక్షితాయిని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధానర్చకులు పెద్దింటి అర్చకం శ్రీనివాసచార్యులు దంపతులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారి విరుపాక్షుల గిరికృష్ణ అతిధులను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించి అతిధులను శేషవస్త్రంతో సత్కరించారు.

# పేదవాడి ఆరోగ్య భద్రతే లక్ష్యం



**మనుబోలు,అక్టోబర్17,ప్రభాతవార్త**రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదవాడి ఆరోగ్య భద్రతే లక్ష్యంగ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి సచివాలయం పరిధిలో వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్ ఏర్పాటుచేసి ఫ్యామిలి డాక్టర్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ,108,104 అంబులెన్స్‌లను పేదలకోసం కొనసాగిస్తున్నాడని తెలిపాడు.జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ప్రముఖ వైద్యులను ఏర్పాటుచేసి ప్రవేటు కార్పోరేట్ వైద్యం తరహాలో వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపాడు.172 రకాల మందులు ఈశిభిరంలో రోగులకు అందజేస్తున్నట్లు గోవర్ధన్‌రెడ్డి తెలిపాడు.348 జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించి 1.50వేల మందికి వైద్యసేవలు అందించనట్లు గోవర్ధన్‌రెడ్డి వివరించాడు.ఈసందర్భంగ కాకాణి శిభిరంలో పలువురు వైద్య సిబ్బందితో మాట్లాడారు. రోగులతో చర్చించారు.మంత్రి వెంట డి.ఎం.అండ్.హెచ్.ఒ పెంచలయ్య,మనుబోలు ప్రభుత్వ వైద్యులు ఎస్.వి.వి.ఎస్ సుబ్బరాజు వున్నారు.ఆగ్రామ వై.సి.పి నేతలు చేడిమాల బుజ్జిరెడ్డి,రమణకుమార్‌రెడ్డి ఆద్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం అభించింది.అనంతరం వడ్లపూడి పంచాయతి బొట్లపాళెం గ్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సిమెంట్‌రోడ్లను ప్రారంభించారు.మంత్రి వెంట వైకాప మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి,నాయకులు బత్తల వెంకటేశ్వరరెడ్డి,నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి,ఈగ సురేష్,రామకృష్ణారెడ్డి,ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు ఆణిముత్యంలా బయటకు వస్తారు

**ముత్తుకూరు,అక్టోబర్17,ప్రభాతవార్త** టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి వైసీపీ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని,ఆయనపై పెట్టిన కేసులన్నీ బోగస్ అని కడిగిన ఆణిముత్యంలాగా బయటకు వస్తారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.మంగళవారం ముత్తుకూరు మండలంలోని పిడతాపోలూరు పంచాయతీలో ప్రజావేదిక బాబుతో నేను అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడిపై వైసీపీ ప్రభుత్వం విషం కక్కుతుందని ఆంధ్రరాష్ట్ర ప్రజలంతా చంద్రబాబునాయుడు ఎప్పుడు బయటకు వస్తారా అని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.ఆయనపై పెట్టిన కేసులన్నీ నిరాధారమైన కేసులని ఆంధ్రరాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని ఆయన అన్నారు.అధికార యంత్రాంగం వైసీపీకి కార్యకర్తల్లాగా వ్యవహరిస్తుందని ఈ పద్ధతి మానుకోవాలని,మూడు నెలల తర్వాత టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని అప్పుడు ఇబ్బంది పడాల్సి వస్తుందని అధికారులు ఇప్పటికైనా మారి ప్రజల పక్షాన నిలబడాలని లేని పక్షంలో తగిన మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.సర్వేపల్లి నియోజకవర్గంలో అవినీతి విళయతాండవం చేస్తుందని ముఖ్యంగా ఎక్కడపడితే గ్రావెల్ తరలింపు ఇష్టానుసారంగా జరుగుతందన్నారు.అధికారంలో ఉన్నా,లేకపోయినా ప్రజల పక్షాన పోరాడుతున్నామని, నా ఒంట్లో ప్రాణం ఉన్నంతవరకు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని,గెలుపు,ఓటమిలు పట్టించుకోనని ఎన్నో ఉద్యమాలు చేసి ఈ రోజు ఈ స్థాయికి వచ్చామని ఆయన అన్నారు.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే ఎవరైతే టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టిఉంటారో వారిని ఎట్టిపరిస్థితుల్లో వదలమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రం నాయకులు బొమ్మి సురేంద్ర,మండల టిడిపి అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,వెంకటాచలం టిడిపి అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్,స్థానిక నాయకులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి,దండు శ్రీనివాసులు,మహేష్,ఉదయ్,నన్నం దీనయ్య, కొత్తపల్లి రమేష్‌శర్మ, ఆలిముత్తు, మల్లికార్జునయాదవ్, శ్యామ్ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్ధేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక ఎన్‌బీటీ కాలనీ, సంజయ్ గాంధీనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను కమీషనర్ వికాస్ మర్మత్ మంగళవారం తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలును అన్ని సచివాలయాల్లో ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య సదుపాయాలు అవసరమైన అందరికి చేరువయ్యేలా సచివాలయం హెల్త్ సెక్రటరీలు కృషి చేయాలని కమీషనర్ సూచించారు. వైద్య శిబిరాల్లో పరీక్షలు, వైద్య సేవలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని కమీషనర్ వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలును అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తున్నామని, సదరు అవకాశాన్ని ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సదుపాయాలు పొందాలని కమీషనర్ ఆకాంక్షించారు. పై కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ శర్మద, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, టీపీఆర్ఓ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## కామాక్షితాయిని దర్శించుకున్న బాల బ్రహ్మానంద సరస్వతీ



**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవార్లను బాలబ్రహ్మానంద సరస్వతీస్వామి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు,మరియు ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా,అతిధి మర్యాదలతో వారిని స్వాగతించారు. అనంతరం స్వామి,అమ్మవార్లకు పూజలు నిర్వహించి వారికి తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం అతిధులను శేషవస్త్రంతో సత్కరించి సన్మానించారు. ఆలయ అర్చకులు వేదాశర్వచనం అందజేశారు.

## మహాగౌరీ దేవి అలంకారంలో శ్రీ కలుగోళమ్మ అమ్మవారు



**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త** కావలి గ్రామ దేవత శ్రీ కలుగోళమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు మహాగౌరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. రాత్రికి చిలకవాహన సేవ నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి దాక అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఆలయ బాధ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# ధాన్యలక్ష్మీ దేవి అలంకారంలో ఆదిలక్ష్మీ అమ్మవారు



**పెంచలకోన(రాపూరు),అక్టోబరు17ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి పట్టమహిషి దేవి అయిన శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారు శరన్నవరాత్రోత్సవాలలో మూడవ రోజైన మంగళవారం ధాన్యలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పూలాంగీ సేవ, పట్టువస్త్ర సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పూలాంగా సేవ,పట్టువస్త్రాల సమర్పణ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యలక్ష్మీ దేవి అలంకారంలో వున్న అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకోని పూజలు నిర్వహించారు.భక్తులకు కావలసిన వసతి,బోజన సౌకర్యాలనుఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి నారాయణలు పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రధానార్చకులు గూండ్లూరు సీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు.అమ్మవారి పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా కోప్పల లిలామోహన్ రెడ్డి, బులగాకుల మధుసూధన్ రెడ్డిలు వ్యవహరించారు.

### శ్రీ గాయత్రి దేవిగా అంకాళ పరమేశ్వరీ మాత

భక్తులు కోంగుబంగారంగా విరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత అయిన శ్రీ పోతుకోండ అంకాళ పరమేశ్వరీ దేవి శరన్నవరాత్రోత్సవాలలో మూడవ రోజైన మంగళవారం శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పన, పూలాంగి సేవ, కుంకుమార్చన నిర్వహించారు. మద్యాహ్నం నెల్లూరు రిషీ ఈవెంట్స్ వారిచే గోప్ప నృత్య ప్రదర్శన నిర్వహించారు.మద్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పాపకన్ను వేణుగోపాల రెడ్డి దంపతులు, పాపకన్ను మధుసూధన్ రెడ్డి దంపతులు, పాపకన్ను దయాకర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకోన్నారు.

### అన్నపూర్ణాదేవి అలంకారంలో నాగవరపమ్మ




**కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజల్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర ్భంగా స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానం నుంచి ఆర్యవైశ్యులు సాంప్రదాయబద్ధంగా కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. మేళాతాళాలు మంగళవాయిద్యాలు వివిధ వేషదారణలతో కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్.రమేష్‌బాబు, సత్యనారాయణ, ఎం.రమేష్‌బాబు అనిల్, రాజగోపాల్, సత్యనారాయణ, నరసింహారావు , పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్తలు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ప్రసాద్ భక్తులు ఉన్నారు.

### రక్తబీజవధ అలంకారంలో కామాక్షితాయి



**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షే త్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో కామాక్షితాయి అమ్మవారు రక్తభీజవద అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

### అన్నపూర్ణగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి



**నెల్లూరు,అక్టోబరు17 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి ప్రత్యేకంగా తయారు చేయించి తీసుకువచ్చిన 600కేజీల స్వీట్స్‌తో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. అర్చక స్వాములు అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఉభయకర్తలుగా శ్రీ వెంకట ప్రసాద్‌రా అండ్ బాయిలర్ రైస్ మిల్ నిర్వాహకులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ్యాధులు ముక్కాల ద్వారకానాద్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



నెల్లూరు ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో..



నెల్లూరు శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో..

## వెల్ఫేర్ స్టాంప్ తీర్మానాన్ని రద్దు చేయాలి



**కోవూరు, అక్టోబర్17 ప్రభాతవార్త :** ఏపీ న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ సెక్షన్ 12ను సవరణ చేస్తూ సివిల్ క్రిమినల్ కేసుల్లో వేసే ప్రతి మధ్యంతర పిటీషన్లపై 20 రూపాయలు వెల్ఫేర్ స్టాంప్ అంటించాలనే ఏకపక్ష అనాలోచిత నిర్ణయాన్ని వెంటనే సవరించాలని కోవూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ రాష్ట్రంలో ఉన్న అన్ని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కార్యదర్శులను సంప్రదించి వారి అభిప్రాయాలను తీసుకోకుండా ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకోవడం మంచిది కాదన్నారు. గత 9 రోజులుగా న్యాయవాదులు విధులు బహిష్కరించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో ఎటువంటి సానుకూల స్పందన రాలేదన్నారు. ఇందుకు నిరసనగా కోవూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. సవరణ చేసిన వెల్ఫేర్ ఫండ్ సెక్షన్ 12బి చర్చలపై ఈ నెల 21వ తేది ఏపీ బార్ కౌన్సిల్ ముందు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను హాజరు కావాలని పిలుపునిచ్చారని. అప్పటివరకు ఈ నిరాహార దీక్షలు కొనసాగుతాయన్నారు. 21వ తేది ఏపీ బార్ కౌన్సిల్ చర్చల అనంతరం తదుపరి కార్యాచరణ నిర్ణయాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు. మంగళవారం దీక్షలో న్యాయవాదులు సీహెచ్ తిరుమలేష్, పి. సునీల్‌కుమార్, చంద్రమోహన్, జి. ప్రసాద్, వీరికి మద్దతుగా సీనియర్ న్యాయవాదులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, జక్కా శేషమ్మ, జి. శ్యామాచార్యులు, దయాకర్‌రెడ్డి, కృష్ణ, నరసింహ, వీరేంద్ర, గాదిరాజు భాస్కర్, ఉమామహేశ్వర్, సుబ్బారెడ్డి, కోవూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ వంశీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి స్టాలిన్‌బాబు, తదితరులు ఉన్నారు.

## చేపట్టే నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, అక్టోబర్17 ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లోని గ్రామ సచివాలయాల ప్రాంగణాల్లో నిర్మాణం చేపడుతున్న మరుగుదొడ్ల భవన నిర్మాణ పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ అన్నారు. కోవూరులోని గ్రామ సచివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే ఈ నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయడమే కాకుండా ఇచ్చిన లక్ష్యాలు నూరుశాతం పూర్తిచేసేలా సంబంధిత మండలాల్లోని ఏఈలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఏఈ జగదీష్, రమేష్, తదితరులు ఉన్నారు.

## కంటి వైద్య శిబిరానికి ఊహించని స్పందన



**కోవూరు, అక్టోబర్17 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామంలోని ప్రామికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ గ్రామంలో 80 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా ఆప్తమాలజిస్ట్ వారందరికీ ఓపిగ్గా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు , కంటి అద్దాల కోసం రెఫర్ చేశారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి పరిశీలించి రోగులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, జి. వెంకయ్య, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, కె. ప్రసాద్, పెద్దసంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## మాముడూరులో ఉచిత వైద్య శిబిరం



**చేజర్ల, అక్టోబర్17, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని మాముడూరులో కిమ్స్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో మంగళవారంఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా కిమ్స్ వైద్యాధికారులు రవికిరణ్, టి.వి.సాయి ,జ్యోతిర్మయి ఆధ్వర్యంలో 120మందికి పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ నెల్లూరు కిమ్స్ ఆధ్వర్యంలో మాముడూరులో పలు దపాలుగా వైద్యశిబిరం నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి పలు సూచనలు , సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుస్తకపఠనంపై అవగాహనా సదస్సు



**అనుమసముద్రంపేట, అక్టోబర్17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకపఠనంపై అవగాహ న కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు దసరా సందర్భంగా ఇచ్చిన సెలవుల్లో వారు గ్రంథాలయ పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో నీతి బోధలు, మహాపురుషుల జీవిత చరిత్రలు తదితర పుస్తకాలను చదివించారు. సెలవురోజుల్లో విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. దీంతో వినోదాన్ని, విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మంచినీటి సరఫరాలో అంతరాయం

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** నగర పాలక సంస్థ పరిధిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ప్రధాన మంచినీటి సరఫరా పైపులైన్ మరమ్మత్తు పనులు జరుగుతున్నందున ఈనెల 18న బుధవారం నాడు ట్యాంక్ పరిధిలోని చంద్రబాబునగర్, బుజబుజ నెల్లూరు, కొత్తూరు, శ్రీలంక కాలనీ ప్రాంతంలోని రిజర్వాయర్లకు మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని కార్పొరేషన్ ఈఈ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత స్థానిక ప్రజలు ముందస్తు జాగ్రత్తలు వహించి మంచినీటిని పొదుపుగా వాడుకుని నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు. 19న మంచినీటి సరఫరా యధావిధిగా జరుగుతుందని పేర్కొన్నారు.

## చంద్రబాబునాయుడు త్వరగా విడుదలకావాలని పూజలు



**జలదంకి, అక్టోబర్17, ప్రభాతవార్త:** చేయనితప్పుకి 37రోజులుగా జైలుజీవితం అనుభవిస్తున్న తెలుగు దేశం పార్టీ అధినేత మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరగ విడుదల కావాలని కోరుతు మంగళవారం గ్రామదేవత పోలేరమ్మతల్లికి ప్రత్యేకపూజలు జరిగాయి. మండల కేంద్రమైన జలదంకిలో వేంచేసివున్న అమ్మలుగన్న అమ్మ పోలేరమ్మకు మిత్రపక్షాలు వెంటరాగ టి.డి.పి మండల అగ్రనేతలందురు ఈపూజ లలో పాల్గొని తమ అదినేత కడిగిన ముత్యంగ బైటకొస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మండలపార్టీ అద్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో స్తానిక పార్టీ కార్యాలయంనుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో పెద్దచెరువు సమీపాన వున్న అమ్మవారి గుడివద్దకు చేరుకున్నారు. ముందుగ పోతురాజు స్వామికి మొక్కిన అనంతరం పోలేరమ్మ దేవతకు 101 కొబ్బరి కాయలు కొట్టారు. పూజలుచేసి వేడుకు న్నారు. అనంతరం మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతు ఏతప్పుచేయని చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాజకీయకక్షతోఅక్రమకేసులు బనాయించి జైల్లోపెట్టారని ఆరోపించాడు. అయితే రేపు శుక్రవారం తప్పక న్యాయదేవత మాపక్షాన నిలిచి మాచంద్రబాబునాయుడు విడుదలౌతాడని ఆశాభావం వ్యక్తంచేశాడు. ఈ కుట్రలో భాగస్వాములందరు తప్పక పశ్చాత్తాప పడక పోరని ఇది అక్షరసత్యమని అన్నారు. జనసేన ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య మాట్లాడుతు చంద్రబాబునాయుడు వంటి గొప్ప నేతను కుట్రతోనే జైలుపాలు చేశారని ఆయన విడుదల అయ్యేంతవరకు పోరూగదని స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత వంటేరు జయచంద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి, కంచర్ల వినోద్‌నాయుడు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, పచ్చాపెంచల్‌నాయుడు, రామవరప్పాడు ఉన్నంరవి, తిరుమలరెడ్డి, మద్దూరు శ్రీనివాసులరెడ్డి, ఏగూరి రఘు, తదితర నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరికి ఆరోగ్యం జగనన్న అకాంక్ష



**జలదంకి, అక్టోబర్17, ప్రభాతవార్త:** పేదలందరి ఆరోగ్యం బాగుండాలన్న సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని వై.సి.పి మండల అధ్యక్షుడు, మండల ఉపాధ్య క్షుడైన పాలవల్లి మాలకొండారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అన్నవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగ పాలవల్లి ఈక్యాంపును పర్యవేక్షించారు. ఓ.పి, రోగులకు చేస్తున్న పరీక్షలు, మందుల పంపిణి వంటివాటిని పరిశీలించారు. వచ్చిన రోగులందరిని ఆప్యాయతగ పలకరించి సురక్షద్వారమంచి వైద్యం అందుతుందని బరోసానిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతు గతంలో ఎపుడు ఇలాంటి వైద్యశిభిరం ఎవ్వరు చేపట్టలేదని ఒక్క జగనన్నే అందరి ఆరోగ్యంకోసం మేలైన వైద్యశిభిరానికి శ్రీకారంచుట్టారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టీ నేతలు గుమ్మిడి రమేష్‌దామెర్ల దేవదాసు, ఎం.పి.డి.ఒ శ్రీధర్, ఎం.ఇ.ఒ శ్రీధర్, అన్నిశాఖల అదికారులు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పేదప్రజలకు వరం

**ముత్తుకూరు, అక్టోబర్17, ప్రభాతవార్త :** జగనన్న సురక్ష పేదప్రజలకు వరమని మండల ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. మంగళవారం సచివాలయం-2కు సంబంధించి యూపి స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష పై క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును దగ్గరుండి పంచాయతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలకే ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్‌కుమార్, ఈవోఆర్డి హేమంత్, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష తో ప్రజలకు రక్ష .....



**వరికుంటపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమముతో రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా ను కల్పిస్తుందనీ సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, ఎంపిటిసి సభ్యురాలు బొల్లా ఆదిలక్ష్మమ్మ లు అన్నారు. పెద్దిరెడ్డిపల్లి సచివాలయ పరిధిలో మంగళవారం ఎంపిటిసి సభ్యురాలు బొల్లా ఆదిలక్ష్మమ్మ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారనీ, ఆరోగ్యానికి, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అనంతరం సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో అదర్శవంతమైన పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియా డారు. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా నిస్తూ, ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ అన్నారు. వృద్దులకు ఈ కార్యక్రమము ఎంతో తోడ్పాటునిస్తుందన్నారు. అనంతరం మెడికల్ క్యాంపు వివిధ పరిక్షలు నిర్వహించుకొన్న రోగులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. అలాగే ఐసిడిఎస్ సిబ్బంది తయారు చేసిన వివిధ రకాల పౌష్టికాహార వంటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి, మాజీ ఎఎంసి చైర్మన్ అలీఅహ్మద్, సొసైటి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి ,స్థానిక వైకాపా నేతలు బొల్లా మురళి, హైమారావు, గుర్రం వెంకటేశ్వర్లు ,జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, మాజీ ఎఎంసి డైరెక్టర్ దాసరి యర్రా ఓబయ్య, వైకాపా జిల్లా ఈసి మెంబర్ మాగంటి శ్రీనివాసులు, సర్పంచ్ లు పేర్ణంపాటి పెద్ద మౌలాలి, ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు ఆర్.శివకుమార్, పావులూరిసురేష్, పి.రవీంద్ర, సిహెచ్‌వో రాజశేఖర్ రాజు, పిహెచ్ఎన్ సుశీల మ్మ, సిబ్బంది యనమల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను వేగవంతం చేయాలి



**వింజమూరు, అక్టోబర్17, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో భూరక్ష పథకం రీసర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్‌డిఓ శీనానాయక్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన విఆర్ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న శాశ్వత భూహక్కు , భూరక్ష పథకం రీసర్వేలో భూముల రీఫిక్సింగ్ సక్రమంగా చేపట్టాలన్నారు. భూ సర్వే రీసర్వే వలన భూముల యజమానులకు అధిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ప్రభుత్వం ముందు చూపుతో భూ యజమానుల శ్రేయస్సు దృష్ట్యా ఈ పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. ఇప్పటికే మండలంలో జనార్ధనపురం, నందిగుంట, ఎ.కిస్తీపురం, బుక్కాపురం గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, ప్రస్తుతం తమిదపాడు, నల్లగొండ్ల గ్రామాల్లో భూరీసర్వే నిర్వహిస్తున్నారన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా తహసిల్దార్ సిబ్బందితో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు ...ర్యక్రమంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, విఆర్ఒలు పాల్గొన్నారు.

## వెంగళరెడ్డి హఠాన్మరణం బాధాకరం



**వింజమూరు, అక్టోబర్17, ప్రభాతవార్త :** వింజమూరులోని నడిమూరుకు చెందిన కోడూరు వెంగళరెడ్డి(46) హఠాన్మరణం బాధాకరమని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన వింజమూరులోని వెంగళరెడ్డి నివాసానికి వెళ్ళి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. వెంగళరెడ్డి మృతి జీర్ణించుకోలేనిదని , చిన్నవయసులోనే మృతిచెందడం బాధాకరమన్నారు. వెంగళరెడ్డి మండలంలోని పలువురు రైతులకు వ్యవసాయంలోని మెళువుకువలు చెబుతూ , నూతన వ్యవసాయ పద్ధతుల్లో సాగుచేస్తూ , వివాదరహితుడిగా అందరితో కలిసిమెలిసి ఉండేవాడన్నారు. ఆయన మరణం బాధాకరమన్నారు. రాజగోపాల్‌రెడ్డి వెంట ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి , వైసిపి తాజా, మాజా కన్వీనర్లు రేవునూరి కృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు అంకిపల్లి నర్సింహారెడ్డి, దాదిబత్తిన గురవారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శాఖవరంలో ఆర్వోప్లాంటు ప్రారంబించిన ఎమ్మెల్యే
## మినరల్ వాటర్ ప్లాంటు నిర్వహణ ప్రశంసనీయం

**వలేటివారిపాలెం అక్టోబరు 17, ప్రభాతవార్త:** సేవాభావంతో మినరల్ వాటర్ ప్లాంటు నిర్వహణ ప్రశంసనీయమని కందుకూరు ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా పయనించాలని ఆయన నిర్వహకులుకు సూచించారు. మంగళవారం ఎస్సీ కాలనీలో 'ప్రవీణ్ మినరల్ వాటర్ ప్లాంటును' ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీ నివాసి గడ్డం పెద ఏసు తన కుమారుడు స్వర్గీయ ప్రవీణ్ జ్ఞాపకార్ధం సుమారు రూ.10లక్షలకు పైగా వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాఖవరం విచ్చేసిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని స్దానిక నేతల ఆధ్వర్యంలో డప్పువాయద్యాలతో పూలు జల్లుతూ ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచభూతాల్లో ఒకటైన నీరు నేడు కాలుష్యానికి గురవతుండడం బాధాకరంమన్నారు. కలుషితమై నీరు త్రాగడం వలన 37రకాలైన వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. ఇవి ప్రాణాంతకమైనవి కాకపోయనప్పటికిని కుటుంబాలను ఆర్దికంగా మానసికంగా చిన్నాభిన్నం చేస్తాయన్నారు. స్వచ్ఛమైన నీటిలభ్యతపై విశ్వాసం పొయిన ఆధునిక కాలంలో మినరల్ వాటర్‌ని అందిస్తుండడం సంతోషదాయకం అన్నారు. గతంలో స్వచ్ఛమైన నీటికోసం ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులును గుర్తుచేశారు. నేడా పరిస్దితుల్లేవన్నారు. శుభ, అశుభ కార ్యక్రమాలకు సైతం మినరల్ వాటర్ అందుబాటులో ఉందన్నారు. లాభాపేక్షలేకుండా ప్లాంటు సేవాభావంతో ప్లాంటును నిర్వహిస్తారన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు వడ్లమూడి నరసయ్య, గడ్డం మాధవరావు, డీలర్ నవులూరి రత్తయ్య, వైసీపీ మండలాధ్యక్షుడు పరిటాల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించాలి



**వింజమూరు, అక్టోబర్17, ప్రభాతవార్త :** విద్యార్థులు ఆంగ్లభాషపై విద్యార్థి దశలోనే పట్టు సాధించాలని గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో ఉదయం 8నుండి12గంటల వరకు పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. దసరా సెలవుల్లో కొంత సమయాన్ని విద్యార్థులు కేటాయించి లైబ్రరీకి వచ్చి లైబ్రరీలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పరిశీలించి ఉపయోగించుకోవాలన్నారు. ఈనెల 14నుండి24వ తేదీ వరకు గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు.

## కావలి శివాలయంలో అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు


**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త :** కావలి పాతవూరులో వేంచేసియున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి (కావలి శివాలయం) ఆలయంలో నవరాత్రోత్సవాలలో భాగంగా అమ్మవారు మంగళవారం రాత్రి అన్నపూర్ణదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు దర్శించుకొని తరించారు. ఉదయం నుండి రాత్రి వరకు అభిషేకార్చనలు, నవకలశార్చన, బాలా జపం, అన్నపూర్ణ హోమం, బలిహరణ, దేవీ ఆలయ ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు ఎ.ఆర్.ఎస్.శశిధర్‌గురుకుల్ అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేసి పూజలు నిర్వహించారు.

## బైకులు వేలం వేసిన ఎస్ఇబి అధికారులు



**సంగం అక్టోబర్ 17 ప్రభాతవార్త :** సంగం పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసులు పట్టుబడిన మూడు మోటార్‌బైకులను ఎస్ఇబి సిఐ సూర్యా నారాయణ నేతృత్వంలో వేలంపాట నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రవికుమార్ పర్య వేక్షించారు .ఈవేలం పాటలో మూడు బైకులు వేలం వేయగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారు 48 వేల 720 రూపాయాలు వచ్చిందని చెప్పారు. ఈవేలం పాటలో ప్రభుత్వం నిర్ణయిం చినదానికన్నా 52 శాతం ఎక్కువ వచ్చిందని అన్నారు. మత్తుపదార్ధాలను నియంత్రించేందుకు ప్రభుత్వం 14500 టోల్‌ఫ్రీనెంబర్‌కు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. అక్రమ మద్యంతోపాటు మత్తు పదార్ధాలు రవాణా చేస్తుంటే ఈ టోల్‌ఫ్రీనెంబర్‌కు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సంగం ఎస్ఐ నాగార్జునరెడ్డి, చేజర్ల ఎస్ఐ ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగంట అలంకారంలో మానసాదేవి అమ్మవారు



**వరికుంటపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** తూర్పు రొంపిదొడ్ల గ్రామంలోని చల్లా వంశస్థుల ఆరాధ్యదైవం శ్రీ మానసాదేవి అమ్మవారు చంద్రగంట అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు ఉదయం నుండి కుంకుమార్చన, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహా నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలతో ,విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## కామాక్షి దేవి అలంకారంలో నాగారపమ్మ



**వరికుంటపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** వరికుంటపాడు లో వెలిసివున్న శ్రీ నాగారపమ్మ ఆలయంలో అమ్మవారు మూడవ రోజు కామాక్షిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి, విశేష పూజలను అందుకుంది. ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వహకులు ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## కృపాల్ టీచర్‌కి బెస్ట్ టీచర్ అవార్డు




**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు ఇంగ్లీషు టీచర్ పిజిడి కృపాల్‌కి ఆరెకె నారాయణ బెస్ట్ టీచర్ అవార్డును నెల్లూరు జిల్లా ఇంగ్లీషు టీచర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అందజేశారు. అవార్డు అందుకున్న కృఫాల్ టీచర్‌ను దామరమడుగు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్,ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతు ఇంగ్లీషు ఉపాధ్యాయులు కృఫాల్ విద్యార్థులకు ఇంగ్లీషు భాషలో శిక్షణ ఇస్తు ప్రతి రోజు స్పోకన్ ఇంగ్లీషుభాషలో ,టోపెల్, లుసిద,చేతి వ్రాత మరియు లెర్న్‌ఏవర్డ్‌ఏడే లో ప్రత్యేక శిక్షణ ఇస్తారని ఆయన అటువంటి ఉపాధ్యాయుడికి బెస్ట్ టీచర్ అవార్డు రావడం ఆనందంగా ఉందని అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు దక్షిణాన వున్న 144వ లెవల్ క్రాసింగ్ గేటు వద్ద సోమవారం రాత్రి పట్టాలు దాటుతున్న అంతోని రాజ్(56)ను చెన్నై వెళ్లే జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బోగోలులోని అంతోనివారి వీధికి చెందిన ఇతను కూలి పనిముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా గేటు దాటే సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనపై బిట్రగుంట జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం




**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త** దగదర్తి మండలంలోని నారాయణపురం (దక్షణమిట్ట) గ్రామంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత చీదరాల చెన్నయ్య ఆద్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం ఏర్పాటు చేసి ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చరిత్ర చూస్తే అపూర్వమైన ఆర్థిక అభివృద్ధి సాంకేతిక సాధనలు మరియు ఆర్థిక వనరులతో వర్ణించబడిన ప్రపంచంలో లక్షలాదిమంది ప్రజలు అత్యంత పేదరికంలో మగ్గడం అంతర్జాతీయ స్థాయిలో నైతిక పతనమే అయినప్పటికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 17 వ తేదిన ఈ దినోత్సవంను ప్రపంచమంతా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.గతంలో కన్నా మన దేశంలో ప్రస్తుతం పేదరిక తగ్గుముఖం పట్టిందని అందుకు కారణం మన ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు అని ఆయన తెలి పారు .ఈకార్యక్రమంలో పేరెంట్స్ కమీటి చైర్మన్ వేగూరు శ్రీనయ్య, పొదుపు మహిళలు వి.వెంకయ్య, ఉప్పురా మారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మా ప్రతాపన్నను మూడో సారి ఎన్నికల్లో విజయం సాధించేలా చూడు



**బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించి రాష్ట్ర కేబినెట్‌లో స్థానం కల్పించేలా దయ చూపాలని మండల వైసిపి నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపి తరపున మూడో సారి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అధిష్టానవర్గం టికెట్ ఖరారు చేసిందని అందుకు పార్టీ ముఖ్యనేతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎంతో మహిమాన్విత పుణ్యక్షేత్రమైన మీ సన్నిధిలో కోరిన కోర్కెలు తీర్చే దైవస్వరూపుడని నీ ఆశీర్వాదంతో మూడో సారి విజయం సాధించి మంత్రివర్గంలో స్థానంలో కల్పించేలా చూడాలని వేడుకున్నారు. మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు టి.పెంచలయ్య, మేకల శ్రీనివాసులు, పర్రి అంకులయ్య, తుమ్మల రమణయ్యనాయుడు, కర్తం సురేంద్రరెడ్డి, కొండబిట్రగుంట దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ పాశం రవీంద్రబాబు, సర్పంచ్‌లు బండ్ల సురేష్, బత్తల శ్రీనివాసులు, ఆర్.రామారావు, పందిపాటి అనిత, కె.సునీల్, రావి సుప్రజ, ఇస్సారపు సావిత్రి, ద్వారం వెంగమ్మ, ఎంపిటిసిలు సాతనాల మాధవ, అమిరిశెట్టి వెంకయ్య, ఎ.కె.సుందర్‌రాజ్, ఎందేటి కొండయ్య,మల్లి మోహన్, లలితమ్మ, కోఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది టిడిపి ప్రభుత్వం ప్రసన్నకుమార్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలి



**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ కుమార్తె భువనేశ్వరి గురించి విమర్శించే స్థాయి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి లేదని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 18 వవార్డులో దొడ్ల కోదండరామిరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు గతంలో ప్రసన్నకుమార్‌రెడ్డి టిడిపిలో ఉన్న సమయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తిట్టినతిట్లు వింటే జగన్‌మోహన్‌రెడ్డి ఉరివేస్తారని ఎద్దేవ చేశారు. జగన్ మోహన్‌రెడ్డి,ప్రసన్నకుమార్‌రెడ్డి ఇద్దరు తండ్రి మరణాలు అడ్డుపెట్టుక ఒని ఎదిగిన నాయకులని విమర్శించా రు.రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి ఆవిషయాన్ని ప్రసన్నకుమార్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చంద్రబాబునాయుడుపై హెల్త్‌బుల్‌టెన్ విడుదల చేయడం విడ్డూ రంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో 15 వందల కోట్లురూపాయాలు దోచుకున్నారని విమర్శించా రు.వైసిపి ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగిపోయి వున్నారు రానున్న ఎన్నికలలో సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో పార్టీ అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, మండలపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, దొడ్ల కోండ రామిరెడ్డి, బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు ,కోవూరు నాయకులు మల్లారెడ్డి,తాళ్ల నరసింహ స్వా మి,దుగ్గిశెట్టి హరినాద్ ,బండ్ల కొండయ్య,ఇమ్మడిశెట్టి సుబ్బారావు, మాల్యాద్రి,వల్లూరు శ్రీనివా సులు, దశరద్‌కుమార్,టిఎన్ఎస్ఎఫ్‌నాయకులు మహేష్,తెలుగుయువత నాయకులు
మహేష్‌నాయుడు,పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**చంద్రబాబు విడుదల కావాలని దినేష్‌రెడ్డి పూజలు** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జైలునుండి విడుదల కావాలని కోరుతు శివాలయంలో కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబునాయుడుపైన అన్యాయంగా కేసులు పెట్టి జైలులో వేశారని అన్నారు.ఆయన త్వరలోనే కడిగిన ముత్యం లాగా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## నేడు అలిచెర్లబంగారుపాళెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

**బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామ సచివాలయానికి సంబంధించి అలిచెర్లబంగారుపాళెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## సంయుక్త సేవా సంస్థకు మైక్, స్పీకర్ బాక్స్ వితరణ



**కావలి రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థకు కావలి పట్టణానికి చెందిన బి.వి.రత్నమ్మ ఛారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బి.వి.రత్నమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త విశ్రాంత అధ్యాపకులు యం.వి.య న్.ప్రసాదరావు మంగళవారం మైక్‌సెట్‌ని వితరణ చేశారు. ఈ మైక్‌సెట్‌ని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రకు అందజే శారు. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, సంస్థ సభ్యులు యం.అజిత్‌బాబులు మాట్లాడారు. సంస్థ ద్వారా గత 8 సంవత్సరాలుగా అనేక రకాలైన సేవలు కొనసాగిస్తూ వుండటం గొప్ప విషయమన్నారు. కార్యక్రమాలు జరిగే సమయంలో మైక్ స్పీకర్ బాక్సు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నామని తెలపగా దా త యం.వి.యన్.ప్రసాదరావు వెంటనే స్పందించి మైక్ స్పీకర్ బాక్సు అందజేయడం సంతోషంగా వుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. దాత యం.వి.యన్.ప్రసాదరావు మాట్లాడుతూ తన సతీమణి బి.వి.రత్నమ్మ పేరు మీద కావలి పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని దానిలో భాగంగా సంస్థకు మైక్ స్పీకర్ బాక్సును అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సభ్యులు వి.నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో శ్రీనివాసుడుకి పూజలు నిర్వహించిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వం స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. చిన్న శేష వాహనంలో సరస్వతి దేవి అలంకారంలో కొలువైన స్వామి వారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణారెడ్డికి బృందావనం కాలనీ అధ్యక్షులు శ్రీరాం మాల్యాద్రి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. కావ్య వెంట మాజీ మున్సిపల్ చైర్మన్లు గ్రంధి యానాదిశెట్టి, పోతుగంటి అలేఖ్యలు పాల్గొని పూజలు నిర్వహించారు.

## వెంగారెడ్డిపాళెంలో జగనన్న సురక్ష సర్వే



**సంగం అక్టోబర్ 17 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో క్లస్టర్-1లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలింటర్లు, ఎఎన్ఎం ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు.బిపి,షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి కూడా పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీలావణ్య, ఎఎన్ఎం రమ, ఆశావర్కర్ వాణి,సుప్రియ,వాలింటరీ శరవణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ మన చేతుల్లోనే వుంది



**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త** క్యాన్సర్ నివారణ మన చేతుల్లోనే వుందని నెల్లూరు రెడ్‌క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్ టి.లక్ష్మి తెలిపారు. కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన 424వ క్యాన్సర్ అవగాహన సదస్సులో డాక్టర్ టి.లక్ష్మి పాల్గొని మాట్లాడారు. నేటి కాలుష్య ప్రపంచంలో మనం తినే ఆహారం దగ్గర నుండి తాగే నీరు, పీల్చే గాలి ఇవి మన శరీరంలో మార్పు తీసుకువచ్చి శరీరంలోని డిఎన్ఎ వ్యవస్థపై పనిచేసి క్యాన్సర్ కారకం అవుతుందని తెలిపారు. కావున మన అలవాట్లు మార్చుకొని జంక్ ఫుడ్, ఆయల్ ఫుడ్స్, ప్లాస్టిక్ వాడకం మానివేసి మంచి అలవాట్లు అలవర్చుకుంటే క్యాన్సర్‌ని నిరోధించవచ్చునని తెలిపారు. దృశ్య రూపకంగా విద్యార్థులకు వివరిస్తూ యువతలో మార్పు వచ్చినట్లయితే ఇంటిలోని పెద్దవారులో మార్పు వస్తుందని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ నేటి యువత క్యాన్సర్ నివారణపై అవగాహన కలిగి వుండాలని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి క్యాన్సర్ నిర్మూలనకర్తలుగా మారాలని పిలుపునిచ్చారు. తమ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించిన నెల్లూరు రెడ్‌క్రాస్ కాన్సర్ హాస్పిటల్ డాక్టర్ టి.లక్ష్మి, డాక్టర్ కన్యాకుమారిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, పరిపాలనాధికారి జి.రమేష్‌బాబు, వివిధ విభాగాలధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూర్‌బాషా(దూదేకుల) సింహగర్జనను జయప్రదం చేయాలి

**కావలి రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త** రాష్ట్ర నూర్‌బాషా సంఘం ఆధ్వర్యంలో నూర్‌బాషాల ఆశయ సాధనకు ఈ నెల 29వ తేది గుంటూరులోని ఆంధ్ర ముస్లిం కాలేజి ఆవరణలో జరిగే సింహగర్జనను జయప్రదం చేయాలని నూర్‌బాషా సంఘం నేతలు పిలుపునిచ్చారు. కావలిలో మంగళవారం సింహగర్జనను సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.అనంతరం నూర్‌బాషా(దూదేకుల) సంఘం నేతలు మాట్లాడారు. 29న జరిగే సింహగర్జనకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి నూర్‌బాషాల ప్రతినిధులు, నూర్‌బాషా సోదర సోదరీమణులు హాజరవుతారని తెలిపారు. కావలి నియోజకవర్గంలోని నూర్‌బాషా సోదర సోదరీమణులు కూడా పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. నూర్‌బాషాలకు అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయించాలన్నారు. మైనార్టీ పదవులలో వర్గీకరణ దామాషా ప్రకారం నూర్‌బాషాలకు పదవులు కేటాయించాలని కోరారు. చట్టసభలలో ఏ పార్టీ అయితే నూర్‌బాషాలకు అవకాశం ఇస్తుందో ఆ పార్టీకి తాము సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్‌బాషా, రాష్ట్ర యూత్ నాయకులు మౌలాలి, జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు షకీరా, షరీఫ్, కావలి నూర్‌బాషా అధ్యక్షులు షేక్ ఖలీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చాంద్‌బాషా, షాన్‌వాజ్, జిలానీ, మస్తాన్, అల్లి సాహెబ్, రఫీ, మహబూబ్ బాషా, కాలే మస్తాన్, అజారుద్దీన్, సభ్యులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి.. నాలుక అదుపులో పెట్టుకో



**నెల్లూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** నారాయణస్వామి మహిళలను కించపరచే విధంగా మరోసారి మాట్లాడావంటే నాలుకచీరేస్తానని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పనబాక విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా, కావాలనే జైల్లో పెట్టించాడని ఆరోపించారు. ఈ తరుణంలో చంద్రబాబునాయుడు ఎంతోకాలంగా అనారోగ్యంతో వైద్యం తీసుకుంటున్నాడని జైల్లో దోమలు, అక్కడి వాతావరణం వల్ల ఆయనకు ప్రాణహాని ఉందని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చెపితే, దానిని నారాయణస్వామి ఆయనకు జైల్లో ఎలాంటి ప్రాణహాని లేదని, ప్రాణహాని ఏదైనా ఉందంటే, అది ఆయన భార్య అయిన భువనేశ్వరియే చంద్రబాబు నాయుడుకి అన్నంలో విషం పెట్టి చంపేస్తుందని, అది లోకేష్, భువనేశ్వరీలు రాజకీయ లబ్ధికోసం చేస్తారని దుర్మార్గంగా మాట్లాడడం సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. నారాయణస్వామికి ఆయన భార్య మీద కూడా ఇలాగే మొదట నుండి అనుమానం ఉందేమోననే అనుమానం, నాకు ఉందని అందువల్ల ఇలాంటి జుగుప్సాకరమైన మాటలు మాట్లాడుతున్నాడని భూలక్ష్మి తన అనుమానాన్ని వ్యక్తపరచారు. పదవుల కోసం రాజకీయాలకు సంబంధంలేని కుటుంబాలలోని ఆడవాళ్ళను సిగ్గు, లజ్జా లేకుండా విమర్శించం చూస్తూంటే వీళ్ళు మనుషులా మానవ మృగాలో అర్థం కావడం లేదన్నారు. నారాయణ స్వామి నియోజకవర్గంలో వడ్డెర మహిళను అతికిరాతకంగా కళ్ళు పీకేసి రక్తమాంసాలు ఊడేలా కొట్టి, హత్య చేస్తే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నారాయణస్వామి ఏమి పీకుతున్నాడని మండిపడుతూ, భువనేశ్వరి తన భర్త బాగోగుల విషయంలో పలు విషయాలను ప్రస్తావిస్తే దానిపై ట్రోల్ చేస్తూ ఒకరు చంద్రబాబునాయుడు ఏమైనా అత్తారింటికి వెళ్ళాడని ఒకరు, ఆయన కూడా మనిషే కాదాని మరొక వైసీపీ నాయకుడు మాటలు చూస్తూంటే వీళ్ళకి మహిళలంటే అంత చులకన భావమని పనబాక మండిపడ్డారు. ఇడుపులపాయలో నాగమణిని హత్య చేసినప్పుడు, మరోచోట మరో మహిళ హత్య గావించబడ్డప్పుడు, డ్రైవర్‌ని హత్య చేసి వారి ఇంటికి పార్శిలు పంపినప్పుడు నోరు తెరవని కుక్కలు ఇప్పుడు మొరగడం ఎందుకన్నారు. ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండి ప్రతిపక్ష నేతలను బూతులు మాటలు మాట్లాడుతూ ఇష్టానుసారం తిడుతూంటే ముసిముసిగా నవ్వుతున్న జగన్ ఒక మనిషేనా అని విమర్శించారు. స్కిల్‌డెవలప్‌మెంట్‌లో ఎలాంటి తప్పు చేయని చంద్రబాబుని ముద్దాయిగా ప్రజలకు చూపించాలనే ప్రయత్నాలు ముమ్మరంగా వైసీపీ నేతలు చేస్తున్నారని ఆమె వివరించారు. ఈ వైసీపీ నేతలు తమ భార్యలు లాగే ఇతర మహిళలు కూడా ప్రవర్తిస్తుంటారని అనుకుంటూ ఇంత నీచంగా మాట్లాడుతున్నారని, నారాయణస్వామి, సజ్జల, రోజాలు దిగజారుడు మాటలు మానుకోవాలని, ఇలాగే మరోసారి భువనేశ్వరిని అసభ్యంగా మాట్లాడితే చీపుర్లు కాదు చెప్పులతో కొడతామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో కప్పిర రేవతి, కొమారి విజయమ్మ, దుర్గంపాటి పద్మజ, పొత్తూరి శైలజ, మంగమ్మ, సుశీలమ్మ, తుపాకుల శివలక్ష్మి, సెల్వి, నిర్మల, ప్రమీల తదతరులు పాల్గొన్నారు.

## లక్షమందితో మమేకం అయ్యేందుకు శ్రీధర్‌రెడ్డి సిద్ధం





**నెల్లూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 24 దసరా రోజు నుండి 33 రోజులపాటు రూరల్ నియోజకవర్గంలో లక్షమందిని కలిసేందుకు తాను ఒక్కడినే వస్తున్నానని, అందుకు మీ సహాయ సహకారాలను అందించాలని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ముస్లిం నేతలతో సంఘీభావ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ 33 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ఈ యాత్ర చేస్తానని తెలిపారు. బారాషాహిద్ దర్గా అభివృద్ధికి, మసీదు నిర్మాణానికి రూ. 15కోట్లు విడుదల చేశారని, రూ.4కోట్లు పనులు మాత్రమే జరిగాయని, దానికి సంబంధించిన బిల్లులు ఇంకా రాలేదని మిగతా పనులు మధ్యలోనే కాంట్రాక్టర్ ఆపేశాడన్నారు. గత టీడీపీ హయాంలో ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల 95శాతం పూర్తి అయిందని, కాని 4ఏళ్ళలో 7నెలల్లో 5శాతం పనులు పూర్తి చేయలేకపోయారని ఆయన ఆరోపించారు. ఆటోనగర్‌లో ప్రజలు కాలుష్యం బారిన పడుతున్నారని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం చేస్తే సంతోషం లేకుంటే రేపటిరోజున టీడీపీ అధికారంలోకి వస్తే వెంటనే పనులన్నీ పూర్తి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. ముస్లిం మైనార్టీలకు ఎప్పుడు నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ హయాత్‌బాబా, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, షేక్ షంషుద్దీన్, నయతుల్లా, నన్నేసాహెబ్, మొహిద్దీన్, అల్లాబక్షు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## మితిమీరిన వేగం ప్రాణాంతకం



**నెల్లూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోకుండా మితిమీరిన వేగంలో వాహనాలను నడపడం ప్రాణాంతకమని నెల్లూరు ట్రాఫిక్ డిఎస్పీ ఎండి అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో ప్రపంచ ట్రామాడే ని అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుబాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభాన్, మెడికవర్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ డాక్టర్ శశిధర్‌రెడ్డి, ఎమర్జెన్సీ విభాగం కృష్ణచైతన్యలు మాట్లాడుతూ ఈ దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందని, అందుకు ప్రధాన కారణం వేగ నియంత్రణ పాటించకపోవడమేనన్నారు. రోజుకి 1000కిపైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే అందులో 400కి పైగా మరణిస్తున్నారన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రమాదాలతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకారం ప్రతి ఏడాదికి 50లక్షల మంది వరకు గాయాల బారినపడుతున్నారని తెలిపారు. అందులో ఏటా గాయలతో దేశంలో 10లక్షలమంది మరణిస్తున్నారని వివరించారు. రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ఎప్పటికప్పుడు వాహనదారులకు అధికారులు సూచనలు, తగు జాగ్రత్తలు చెపుతూ వాహనదారుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాన్ని నడపడం, ముందు వాహనాన్ని అధిగమించేందుకు వేగంగా వెళ్ళడం, నిద్ర వస్తున్నా వాహనాన్ని నడపడం, సిగ్నల్స్‌ని పాటించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ ఉన్నవారు వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తే వారిని ప్రాణాపాయం కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ఆసుపత్రి ఆర్థోపెడిక్ డాక్టర్ కుమార్‌బాబు, న్యూరోసర్జన్ డాక్టర్ గంగపట్నం దినేష్, భానుప్రకాష్, ధీరజ్, మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు సెంటర్ హెడ్ ధీరజ్‌రెడ్డి, మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సెంటర్ హెడ్ బిందురెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీకి గుడ్‌బాయ్ చెప్పనున్న ప్రజలు



**నెల్లూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త- వైద్యం** రానున్న సార్వత్రిక 2024 ఎన్నికల్లో ప్రజలు నూటికి నూరుపాళ్ళు వైసీపీకి గుడ్‌బాయ్ చెప్పను న్నారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని నారాయణ గోమతి క్యాంపు కార్యాలయంలో నారాయణ 14, 42, 51, 52 డివిజన్ల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. టీడీపీకి అనుకూలంగా ప్రజాక్షేత్రంలో వాతావరణం నెలకొందన్నారు. అందుకు ప్రధాన కారణం జగన్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలేనన్నారు. తప్పుడు కేసుల్లో టీడీపీ నాయకులను భయపెట్టలేరన్నారు. త్వరలోనే జగన్ చేస్తున్న అరాచకాలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, నగర నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, ప్రశాంత్, సుభాన్, పావురాళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

